ఈనాడు
epaper.eenadu.net

# గిరిజన గురుకులం..
# దేశంలోనే ప్రథమం

☛ సంగారెడ్డి న్యాయ కళాశాల ప్రత్యేకత

☛ నేడు, రేపు తక్షణ ప్రవేశాలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్‌: సంగారెడ్డిలోని గిరిజన(పురుషుల) గురుకుల న్యాయ కళాశాలకో ప్రత్యేకత ఉంది. గిరిజనులకు సంబంధించి దేశంలోనే తొలి గురుకుల సంక్షేమ న్యాయ కళాశాల ఇది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి న్యాయవిద్య కోర్సులో మిగిలిన సీట్ల భర్తీ కోసం తక్షణ ప్రవేశాలను ఈనెల 6, 7వ తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల న్యాయ కళాశాలలో ఉన్న అవకాశాలు, సదుపాయాలపై కథనం..


గిరిజన గురుకుల న్యాయ కళాశాల

## అయిదేళ్ల కోర్సు..

ఇంటర్మీడియట్‌ అర్హతతో లాసెట్‌ రాసిన వారిలో ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. రిజర్వేషన్లు ఉంటాయి. ఇక్కడ సీటు సాధిస్తే అయిదేళ్లలో న్యాయవిద్య కోర్సు(బీఏ ఎల్‌ఎల్‌బీ) పూర్తి చేసేందుకు వీలుంటుంది. 2020-21 విద్యా సంవత్సరం నుంచి కళాశాల నిర్వహిస్తున్నారు. ఏటా 60 మందికి ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందేలా సీట్లు కేటాయిస్తున్నారు. అవగాహన లోపంతో ఈ కళాశాలను చాలామంది ఎంచుకోకపోవడంతో ఏటా సీట్లు మిగులుతున్నాయి. ప్రస్తుతం ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరముంది.

## నేరుగా కళాశాలకు రావాలి..



సంగారెడ్డిలోని గిరిజన సంక్షేమ గురుకుల న్యాయ కళాశాలలో తక్షణ ప్రవేశాలకు ఆసక్తి ఉన్నవారు నేరుగా కళాశాలకు రావాలి. ఇంటర్మీడియట్‌ ఉత్తీర్ణులై, టీజీ లాసెట్‌-2026లో అర్హత పొందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్‌ అడ్మిషన్లు నిర్వహిస్తున్నాం. కళాశాలలో చేరితే అయిదేళ్లలో న్యాయవిద్య కోర్సును ఉచితంగా పూర్తి చేసేందుకు వీలుంటుంది.

– శ్రీనివాస్‌, న్యాయ కళాశాల ప్రిన్సిపల్‌

## మెరుగైన సదుపాయాలు..

గిరిజన గురుకుల న్యాయ కళాశాలలో సీటు సాధించినవారు ఎలాంటి ఖర్చుల్లేకుండా కోర్సు పూర్తి చేయొచ్చు. భోజన, వసతి సదుపాయాలుంటాయి. నిపుణులైన అధ్యాపకులు ఉన్నారు. గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఈ-గ్రంథాలయం ఉన్నాయి. విద్యార్థుల ఆరోగ్యానికి బాటలు వేసేలా అన్ని వసతులతో వ్యాయామశాలను ఏర్పాటు చేశారు.

| ప్రస్తుతం అందుబాటులో ఉన్న సీట్లు.. ఖాళీలు | ఎస్టీ | బీసీ | అనాథ |
|---|---|---|---|
| | 34 | 2 | 1 |